క్లుప్తంగా

సమస్యల పరిష్కారంలో కేంద్ర ప్రభుత్వం విఫలం



సమ్మె నోటీసు అందజేస్తున్న అంగన్‌వాడీలు

నల్లగొండటౌన్: అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి ఆరోపించారు. ఈనెల 16న కార్మికుల దేశవ్యాప్త సమ్మె నేపథ్యంలో యూనియన్ ఆధ్వర్యంలో ఐసీడీఎస్ పీడీ కృష్ణవేణికి శనివారం సమ్మె నోటీసు అందజేశారు. సమ్మెలో అంగన్‌వాడీలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో దండంపల్లి సత్తయ్య, అద్దంకి నరసింహ, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు, పాదూరి లక్ష్మి, రేణుక, పద్మ పాల్గొన్నారు.

సమ్మె నోటీసు అందజేత



రైస్ మిల్లర్స్‌కు సమ్మె నోటీసు అందజేస్తున్న లారీ డ్రైవర్స్ యూనియన్ నాయకులు

చిట్యాల: ఈ నెల 16న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెలో పాల్గొనేందుకుగాను చిట్యాల పట్టణ రైస్ మిల్లర్ లారీ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ (సీఐటీయూ) యూనియన్ ప్రతినిధులు శనివారం చిట్యాల పట్టణ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తేరటుపల్లి హన్మంతుకు సమ్మె నోటీసు అందజేశారు. వారిలో యూనియన్ గౌరవ అధ్యక్షుడు సయ్యద్ అజీద్, మోహన్, నర్సింహ, లింగస్వామి, యాదయ్య, కృష్ణ, యాదయ్య పాల్గొన్నారు.

ఏఎమ్మార్పీ నీటి విడుదలపై హర్షం

కనగల్: ఏఎమ్మార్పీ ప్రధాన కాలువ ద్వారా నీటిని విడుదల చేయడంతో జిల్లా కిసాన్ సెల్ కన్వీనర్ గోలి జగాల్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. శనివారం ఏఎమ్మార్పీ ప్రధాన కాలువను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పందించి నీటిని విడుదల చేయించడం పట్ల ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాల్లోని చెరువులు, కుంటలను కాలువ నీటి ద్వారా నింపే విధంగా చూడాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోలి నర్సిరెడ్డి, సుంకిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు సన్మానం

కనగల్: మండలంలోని జి.యడవల్లి గ్రామానికి ప్రత్యేక అధికారిగా కనగల్ తహసీల్దార్ జ్యోతి బాధ్యతలు స్వీకరించారు. ఈమేరకు శనివారం కాంగ్రెస్ పార్టీ ఓబీసీ మండల వైస్ ప్రెసిడెంట్ గాని నరేష్, కేవీఆర్ సోషల్ మీడియా మండలాధ్యక్షుడు పోలే విజయ్‌కుమార్‌లు ఆమెను సన్మానించారు. కార్యక్రమంలో ఆర్ఐ యాదగిరి పాల్గొన్నారు.

పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన



అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయుడు

గట్టుప్పల్(చండూరు): గట్టుప్పల్ మండలంలోని తేరట్‌పల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడు ఉదావత్ లచ్చిరాం నాయక్ పరిశుభ్రతపై తాను రాసి, పాడిన కాళ్లు.. చేతులూ.. ముఖం కడుక్కో.. ఆ తర్వాతే ప్లేట్ కడుక్కో అనే పాటను సెల్‌ఫోన్ ద్వారా వినిపిస్తూ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడిని విద్యార్థుల తల్లిదండ్రులు అభినందిస్తున్నారు.

గీతామందిర బ్రహ్మోత్సవాల కరపత్రాల విడుదల

నకిరేకల్: నకిరేకల్‌లోని ఈ నెల 18 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్న గీతా మందిర 26 వార్షిక బ్రహ్మోత్సవాలు, భీష్మ ఏకాదశి ప్రచార కరపత్రాలను స్థానిక మందిరంలో శనివారం మందిర అధ్యక్షుడు పబ్బతి వెంకన్న విడుదల చేశారు. కార్యక్రమంలో ప్రచార భజన మండలి అధ్యక్షుడు గంజి మారయ్య, ప్రధాన కార్యదర్శి కూరెళ్ల వెంకన్న, ఉప్పల రమేష్, మంచుకొండ సోమయ్య, అనంతుల చంద్రయ్య, కొత్తురు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

దొంగ అరెస్ట్

నల్లగొండ క్రైం : తాళం వేసిన ఇంట్లో చోరీకి యత్నించిన దొంగను పోలీసులు అరెస్ట్ చేశారు. నల్లగొండ పట్టణం హనుమాన్‌నగర్‌కు చెందిన శ్యామల పక్కింటికి వెళ్లిన సమయంలో జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన అనీఫ్ ఇంట్లోకి చొరబడ్డాడు. ఈ క్రమంలో శ్యామల ఇంటికి తిరిగి రాగా లోపలి నుంచి గడియ పెట్టుకున్నాడు. బాధితురాలు 100కు ఫోన్ చేయడంతో పోలీసులు వచ్చి అనీఫ్‌ను అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపరిచారు.

మొక్కల పెంపకానికి సన్నద్ధం

- పదో విడత హరితహారానికి ఏర్పాట్లు
- నర్సరీల్లో 88వేల మొక్కలు పెంచాలని అధికారుల లక్ష్యం



బండపాలెం నర్సరీలో విత్తనాలు నాటుతున్న కూలీలు

కేతేపల్లి: మండలంలో పదో విడత హరితహారానికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. హరితహారం ప్రారంభం నాటికి గ్రామాల్లో మొక్కలు అందుబాటులో ఉంచే విధంగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. కేతేపల్లి మండల వ్యాప్తంగా దాదాపు 88వేల మొక్కల పెంపకానికి అధికారులు నర్సరీల్లో నిర్వహణ పనులు వేగవంతం చేశారు.

ప్రతి నర్సరీలో 5500 మొక్కల పెంపకం

మండలంలో 16 గ్రామాలు ఉన్నాయి. ప్రతి గ్రామంలో వన నర్సరీలు ఏర్పాటు చేసి అందులో మొక్కలు పెంచే పనులు ముమ్మరం చేశారు. ఈసారి హరితహారం ప్రారంభోత్సవం నాటికి మండలంలోని ప్రతి నర్సరీలో కనీసం 5,500 వేల మొక్కలు అందుబాటులో ఉంచాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇప్పటి వరకు ఆయా నర్సరీలలో 4 వేల మొక్కలు అందుబాటులో ఉండగా ప్రస్తుతం కొత్తగా 88 వేల మొక్కలు పెంచేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు కానుగ, ఉసిరి, వేప, ఫిల్టోఫ్రాం, రావి, నల్లమద్ది, చింత, కరివేపాకు, జామ, సీతాఫలం నేరేడు దానిమ్మ, గన్నేరు, గులాబి, కాగితం పూల మొక్కల విత్తనాలు నాటేందుకు అధికారులు ప్రాధాన్యత ఇస్తున్నారు.

ఉపాధిహామీ పరిధిలో నర్సరీలు..

గ్రామాల్లో వననర్సరీలను ఉపాధిహామీ పథకంలో ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే నర్సరీలకు మట్టి తెప్పించిన అధికారులు కూలీలతో శుభ్రం చేయించి ప్లాస్టిక్ బ్యాగుల్లో నింపే పనులు పూర్తి చేశారు. ప్రస్తుతం మట్టిని నింపిన బ్యాగులను నర్సరీల్లో వరుసగా పేర్చటం, విత్తనాలు నాటడం, నీరు పెట్టడం లాంటి పనులు చేయిస్తున్నారు. నర్సరీల నిర్వహణ భాద్యత గ్రామ పంచాయతీలదే కావటంతో పంచాయతీ కార్యదర్శుల పర్యవేక్షణలో వన సేవకులు, ఫీల్డ్ అసిస్టెంట్లు చకచకా పనులు చేయిస్తున్నారు.

మొక్కల సంరక్షణపై దృష్టి సారించాలి



మొక్కల సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి. విద్యుత్ వైర్ల కింద మొక్కలు నాటితే అవి ఏపుగా ఎదిగి వైర్లకు తాకటంతో వాటిని నరికేస్తున్నారు. అధికారులు ముందస్తుగా మొక్కలు నాటే స్థలాలను పరిశీలించి ఎంపిక చేయాలి. అప్పుడే హరితహారం లక్ష్యం నెరవేరుతుంది.

– జగన్నాథం, గుడివాడ

నిత్యం పర్యవేక్షిస్తున్నాం



పదో విడత హరితహారానికి 88వేల మొక్కలు అందుబాటులో ఉంచాలని లక్ష్యం పెట్టుకున్నాం. 16 పంచాయతీల్లో ఏర్పాటు చేసిన నర్సరీల్లో మొక్కల పెంపకానికి ఏర్పాట్లు ముమ్మరం చేశాం. ప్లాస్టిక్ బ్యాగుల్లో మట్టిని నింపి విత్తనాలు నాటించాం. ఈ పనులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాం.

– సురేందర్, ఈజీఎస్ ఏపీఓ, కేతేపల్లి

హరిజనవాడలో యువకుల శ్రమదానం

నాంపల్లి: మండల కేంద్రంలోని హరిజనవాడ కాలనీ లో వృథాగా ఉన్న ప్లాట్లల్లో చెట్లు పెరిగి వాహనాలకు రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయి. దీంతో కాలనీ యువకులు శనివారం స్వచ్ఛందంగా శ్రమదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఎదుళ్ల పృథ్వీరాజు, గాదెపాక నాగరాజు, కత్తుల రాజు తదితరులున్నారు.

విద్యార్థులు పట్టుదలతో చదవాలి



మాట్లాడుతున్న జెడ్పీటీసీ వెంకటేశ్వర్‌రెడ్డి

నాంపల్లి: విద్యార్థులు పట్టుదలతో చదివి గమ్యస్థానాలకు చేరుకోవాలని జెడ్పీటీసీ ఎలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. నాంపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో శనివారం ఏర్పాటు చేసిన పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల ఎస్ఓ విజయశ్రీ, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, ముష్టిపల్లి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు నాగేశ్వర్‌రావు, ఉపాధ్యాయులు మల్లేశ్వరీ, మమత, రేవతమ్మ, జ్యోతి శ్రీలత, ప్రేమలత, లలితవాని, జానీబేగం తదితరులు ఉన్నారు.

విద్యాభివృద్ధికి పీఆర్‌ఆర్ ఫౌండేషన్ కృషి అభినందనీయం



విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేస్తున్న ఫౌండేషన్ చైర్మన్ చెల్లం పాండురంగారావు

చండూరు: విద్యాభివృద్ధికి పీఆర్‌ఆర్ ఫౌండేషన్ చేస్తున్న కృషి అభినందనీయమని ప్రధానోపాధ్యాయుడు రామలింగం అన్నారు. శనివారం చండూరు మండలంలోని బంగారిగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు గణితం, సైన్స్ సబ్జెక్ట్ లాస్ట్ మినిట్ రివిజన్ పుస్తకాలు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా పీఆర్‌ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చెల్లం పాండురంగారావును ఆయన అభినందించారు. కార్యక్రమంలో జానపద కవి, గాయకులు కస్తాల వెంకన్న, ఉపాధ్యాయులు వెంకన్న, కై రుద్దీన్, నరేష్, ఎలిజబెత్, చెల్లం శివ తదితరులు పాల్గొన్నారు.

పెద్దాపురం తెలంగాణ ఆదర్శ పాఠశాలలో..

నాంపల్లి: మండలంలోని పెద్దాపురం గ్రామంలో తెలంగాణ ఆదర్శ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు శనివారం గణితం, సైన్స్, సబ్జెక్ట్ లాస్ట్ వినిట్ రివిజన్ పుస్తకాలను పీఆర్‌ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ దేవసింగ్, పాఠశాల ప్రిన్సిపాల్ కవిత, పీఆర్‌ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చెల్లం పాండురంగారావు, మహిళా సమాఖ్య జిల్లా కన్వీనర్ గిరిరమ, గజ్జల సత్యం, చెల్లం శివ తదితరులున్నారు.

కేంద్ర బడ్జెట్ కేవలం కార్పొరేట్లకే అనుకూలం



నల్లగొండలో బడ్జెట్ ప్రతులను దహనం చేస్తున్న రైతు సంఘం నాయకులు

నల్లగొండటౌన్: కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కేంద్ర బడ్జెట్ పేదల బడ్జెట్ కాదని, కేవలం కార్పొరేట్లకు ఉపయోగపడే విధంగా ఉందని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కమిటీ సభ్యుడు పండ శ్రీశైలం, జిల్లా కమిటీ సభ్యుడు కుంభం కృష్ణారెడ్డి ఆరోపించారు. శనివారం నల్లగొండలోని సుభాష్ విగ్రహం వద్ద కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ పత్రాలను దహనం చేసి మాట్లాడారు. కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి నిధులు, మౌలిక వసతులు కల్పిస్తున్నామని చెప్పినప్పటికీ వాస్తవ కేటాయింపులో చేయలేదన్నారు. కార్యక్రమంలో నాయకులు గంజి మురళి, దండంపల్లి సత్తయ్య, కొండ వెంకన్న, మన్నె భిక్షం, జిల్లా అంజయ్య, పాక మల్లయ్య, విష్ణుమూర్తి, కోటేశ్వర్‌రావు, యాదయ్య, జానయ్య, రాములు, వెంకన్న, శివ, శ్రీరంగం, శివమ్మ పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ప్రతుల దహనం

చిట్యాల: వ్యవసాయ రంగానికి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించలేదని ఆరోపిస్తూ చిట్యాలలో శనివారం రైతు సంఘం ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు బండ శ్రీశైలం మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్‌లకు కట్టబెట్టాలని చూస్తుందని విమర్శించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఐతరాజు నర్సింహ, మాజీ ఎంపీపీ జొగ్రిగల శ్రీనువాసులు, నాయకులు శీలా రాజయ్య, నారబోయిన శ్రీనువాసులు, గునగంటి కృష్ణయ్య, జిట్ట స్వామి, ఉడుగు సత్తయ్య పాల్గొన్నారు.

వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు కట్టబెడుతున్న కేంద్రం

మర్రిగూడ: కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు కట్టబెడుతోందని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య ఆరోపించారు. శనివారం మర్రిగూడ మండల కేంద్రంలో రైతు సంఘం, సీఐటీయూ ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ ప్రతులను దహనం చేసి నిరసన తెలిపారు. అనంతరం ఈనెల 16న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మె నోటీసును ఎంపీడీఓ కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో కొట్టం యాదయ్య, గడగోటి వెంకటేష్, వట్టిపల్లి హనుమంతు, మాడుగుల శ్రీను, ఊరిపక్క భిక్షమయ్య, యాదమ్మ, నర్సింహ, వెంకటయ్య పాల్గొన్నారు.

కేసీఆర్‌ను కలిసిన చిరుమర్తి



నకిరేకల్: నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శనివారం హైదరాబాద్‌లోని నందినగర్ లో మాజీ సీఎం కేసీఆర్‌ను కలిశారు. గజ్వేల్ ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శిగా రూప



రూపకు నియామకపత్రం అందజేస్తున్న మాధవి

నల్లగొండ: కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శిగా దుబ్బ రూప నియామకమయ్యారు. ఈమేరకు శనివారం స్థానికంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు గోపగాని మాధవి నియామకపత్రం అందజేశారు.

గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

కనగల్: మండలంలోని జి.యడవల్లి గ్రామాన్ని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సహకారంతో అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం అనూప్‌రెడ్డి అన్నారు. శనివారం గ్రామంలో 4, 8వార్డుల్లో ఇంటింటికీ తిరుగుతూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తాగునీరు, డ్రెయినేజీ నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. ఆయన వెంట గౌని నరేష్ తదితరులున్నారు.

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వైద్యుల దినోత్సవం

నకిరేకల్: నకిరేకల్‌లో శనివారం వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ మహిళా వైద్యుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శ్రీవేద హాస్పిటల్ డాక్టర్ సోమ శుశ్రతను సన్మానించారు. కార్యక్రమంలో క్లబ్ రీజియన్ చైర్మన్ దేవరశెట్టి సత్యనారాయణ, అధ్యక్షుడు ఉప్పల శివకృష్ణ, ప్రతినిధులు గుడిపాటి రవి, వజ్రపు సంతోష, వీరవెల్లి రఘునాథ్, గుండా గోపి, తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలతో మోసం చేస్తున్న కాంగ్రెస్



మాట్లాడుతున్న నాగం వర్షిత్‌రెడ్డి

నల్లగొండ టూటౌన్: కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలని చెప్పి ప్రజలను మోసం చేసిందని, ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మభ్య పెడుతోందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి ఆరోపించారు. శనివారం నల్లగొండలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతు బంధు ఇవ్వకుండా రైతులను మోసం చేసిందని, రుణమాఫీ 9వ తేదీన చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు వాటి గురించి స్పందించడం లేదన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు అడిగేందుకు వారికి అర్హత లేదన్నారు. ప్రజల పక్షాన పోరాడేది బీజేపీ మాత్రమేనన్నారు. అయోధ్యకు ఈనెల 19న రైలు వెళ్తుందని, ఇప్పటి వరకు 1314 మంది టికెట్ రిజర్వు చేసుకున్నట్లు తెలిపారు.

బోయినపల్లికి రేషన్ షాపు మంజూరు చేయాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న లక్ష్మీనారాయణ తదితరులు

కనగల్: మండల పరిధిలోని బోయినపల్లి గ్రామానికి రేషన్ షాపు మంజూరు చేయాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగం లక్ష్మీనారాయణ, గ్రామస్తులు కోరారు. ఈమేరకు శనివారం కనగల్ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జ్యోతికి వినతిపత్రం అందజేశారు. బోయినపల్లి గ్రామస్తులు బుడుమర్లపల్లికి వెళ్లి రేషన్ తెచ్చుకోవాల్సి వస్తుందని తెలిపారు. వృద్ధులు, వికలాంగులు, మహిళలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. బోయినపల్లి గ్రామపంచాయతీకి నూతనంగా రేషన్ షాపు మంజూరు చేయాలన్నారు. వినతిపత్రం అందించిన వారిలో కారింగు రామచంద్రు, సింగం వెంకటేశం, చిత్రం శ్రీను, నూనె సత్తయ్య, సింగం రవి, జెట్టి శంకర్, అంబటి శేఖర్, సింగం కిరణ్, సింగం నాగరాజు పర్సన బోయిన శివకుమార్, నూనె నవీన్, సింగం శంకర్, సింగం లక్ష్మణ్, గంగుల శ్రీను, రుద్రాక్షి మురళి, భీమనగోని శంకర్ తదితరులున్నారు.

సర్పంచ్‌ల పదవీ బాధ్యతలు కీలకం



సర్పంచ్‌లను సన్మానిస్తున్న జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి

మర్రిగూడ: గ్రామాల్లో సర్పంచ్‌ల పదవీ బాధ్యతలు కీలకమైనవని జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి అన్నారు. ఇటీవల పదవీకాలం పూర్తయిన సర్పంచ్‌లకు శనివారం మర్రిగూడ మండల కేంద్రంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని సన్మానించారు. కార్యక్రమంలో తహసీల్దార్ బక్క శ్రీనివాసులు, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, ఎస్ఐ కె.రంగారెడ్డి, డీటీ జుటూరు తారకరామన్, వైస్ ఎంపీపీ కట్కూరి వెంకటేష్‌గౌడ్, ఎంపీటీసీలు సిలివేరు విష్ణు, ఏర్పుల శ్రీశైలం, బంతిలాల్, మాజీ సర్పంచ్‌లు పాక నగేష్‌యాదవ్, నల్ల యాదయ్య, ఐతపాక జంగయ్య, ఆంబోతు సుధాకర్‌నాయక్, చిట్యాల సబితయాదగిరిరెడ్డి, కల్లు స్వాతినవీన్‌రెడ్డి, కుంభం నర్సమ్మమాధవరెడ్డి, నూన్సావత్ సక్కుబాయిబిచ్చ నాయక్, మాడం శాంతమ్మవెంకటయ్య, మాదగోని శేఖర్, మార్నేని నిర్మలలూర్దయ్య, వెన్నమల్ల నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

విధులు బాధ్యతాయుతంగా నిర్వర్తించాలి



మాట్లాడుతున్న ఎంపీపీ మోహన్‌రెడ్డి

మర్రిగూడ: గ్రామాల్లో ప్రత్యేక అధికారులు తమ పాలనను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యుత్ సమస్యలు ఉన్నాయని ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, ఆదర్శ పాఠశాలలో తాగునీటి సమస్య ఉందని కోఆప్షన్ మెంబర్ సభ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ ప్రతి సమస్య పరిష్కారానికి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ బక్క శ్రీనివాసులు, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి, సూపరింటెండెంట్ యాకుబ్, పలు శాఖల అధికారులు, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమానికి నిధులు కేటాయించాలి



మాట్లాడుతున్న కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పామనగుళ్ల అచ్చాలు

చిట్యాల: కల్లు గీత కార్మికుల సంక్షేమానికి అవసరమైన నిధులు ప్రభుత్వం కేటాయించాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పామనగుళ్ల అచ్చాలు కోరారు. చిట్యాలలో శనివారం నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. తాటిచెట్టుపై నుంచి పడి మృతి చెందిన గీత కార్మికులకు, గాయాలైన వారికి నిబంధనలు సడలించి డాక్టర్ల ధ్రువీకరణతో ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. ఉచితంగా మోటార్ సైకిల్స్, అధునాతన మోకులు అందించాలని కోరారు. మామిడి హన్మంతు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మండల నాయకులు గునగంటి కృష్ణయ్య, నకిరేకంటి రాములు, ఊడుగు సత్తయ్య, భిక్షపతి, పామనగుళ్ల వెంకన్న, మాదగోని దేవయ్య, ముద్దగోని లింగయ్య పాల్గొన్నారు.

ఇంటి నిర్మాణానికి రూ.10లక్షలు ఇవ్వాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న సంఘం నాయకులు

కేతేపల్లి: పేదలకు ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రూ.10లక్షలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బొజ్జ చినవెంకులు డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు శనివారం కేతేపల్లి తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. వారిలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి లూర్దుమారయ్య, వంగూరి వెంకన్న, సైదులు, సాదయ్య, అశోక్ తదితరులున్నారు.

పీఏసీఎస్ డైరెక్టర్ ఎన్నిక



సైదులును సన్మానిస్తున్న వెంకటేశ్వరావు

నకిరేకల్: తాటికల్ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం(పీఏసీఎస్)లో ఖాళీగా ఉన్న డైరెక్టర్ స్థానంలో మెజారిటీ డైరెక్టర్లు కలిసి ఓగోడు గ్రామానికి చెందిన చేతరాజు సైదులును ఎన్నుకున్నారు. నడిగూడెం గ్రామానికి చెందిన రాచకొండ సునీల్ గత ఎన్నికల్లో డైరెక్టర్ పదవికి ఎన్నికయ్యారు. ఈయన నకిరేకల్ మున్సిపల్ కౌన్సిలర్‌గా ఎన్నిక కావడంతో డైరెక్టర్ పదవికి రాజీనామా చేశారు. ఈమేరకు శనివారం సంఘం సీఈఓ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో నిర్వహించిన సమావేశంలో మొత్తం 11మంది డైరెక్టర్లు హాజరుకాగా.. ఏడుగురు డైరెక్టర్లు కలిసి చేతరాజు సైదులును ఎన్నుకున్నారు. ఈయనను సంఘం వైస్ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వరరావు, డైరెక్టర్లు నకిరేకంటి నరేందర్, బచ్చుపల్లి భుజంగరావు, సామ సత్తిరెడ్డి, నూకల యశోధ, బొప్పని సరోజ, జిల్లా నర్సయ్య సన్మానించారు.

వీడ్కోలు సమావేశం

నల్లగొండ: పట్టణంలోని పానగల్ రోడ్డులో భారత్ భవిత హైస్కూల్‌లో శనివారం పదో తరగతి విద్యార్థులకు తొమ్మిదో తరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. అనంతరం కరస్పాండెంట్ మొదుగు సత్తిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జ్ మోదుగు జ్యోతి, ట్రస్మా జిల్లా ప్రెసిడెంట్ ముక్కాముల రాంమోహన్, ఉపాధ్యాయులు నాగయ్య, నాగేందర్, శ్రీనివాస్, బెంజిమెన్, దత్తసాయి, అనుపమ పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనమందించాలి

మర్రిగూడ: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం మర్రిగూడ మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలను ఆయన పరిశీలించారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ఆయన వెంట లెంకలపల్లి ఎంపీటీసీ ఏర్పుల శ్రీశైలం, ప్రత్యేక అధికారిణి జ్యోతి, ఉపాధ్యాయులు ఉన్నారు.

పాఠశాలల్లో స్వపరిపాలన దినోత్సవం



నాంపల్లి హైస్కూల్‌లో ఉపాధ్యాయులతో విద్యార్థులు

నల్లగొండ: నల్లగొండలోని మాన్యంచెల్క ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు హబీబ్ మహ్మద్ మాట్లాడుతూ స్వపరిపాలన దినోత్సవంతో విద్యార్థులకు బోధన, అభ్యసన, నాయకత్వ లక్షణాలు అలవడతాయన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు షాహీన్ తయ్యబ్, కౌసర్ జహన్, ఫాతిమా జహెర, సమినా బేగం పాల్గొన్నారు.

నాంపల్లి: నాంపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి, తోటి విద్యార్థులకు బోధించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.దామోదరాచారి, నారాయణ, కృష్ణయ్య, కృష్ణారెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

కట్టంగూర్: మండలంలోని దుగినవెల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులు రాజకీయ నాయకులుగా, ఉపాధ్యాయులుగా, వివిధ శాఖల అధికారులుగా వ్యవహరించారు. ప్రతిభ చూపిన వారికి హెచ్‌ఎం వెంకటరమణ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మురళయ్య, లలిత, జ్యోతి, శ్రీనివాసరావు, వెంకట్‌రెడ్డి, లీలావతి, రాంమోహన్, నర్సయ్య, కిరణ్‌కుమార్, సైదులు పాల్గొన్నారు.

మర్రిగూడ: మండల కేంద్రంలోని శ్రీగాయత్రి పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి, తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ పందుల యాదయ్యగౌడ్, ప్రిన్సిపాల్ ఐతగోని పాండు, ఉపాధ్యాయులు జాజాల రామకృష్ణ, యాదయ్య, స్వాతి, వసంత, హేమలత, గోదాదేవి, సుహాసిని విద్యార్థులు పాల్గొన్నారు.



నల్లగొండ: స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు



కట్టంగూర్: దుగినవెల్లి ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో ఉపాధ్యాయులు